నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
సోమవారం | 17 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

నిజాంపేటలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తా

- సుహాసిని రెడ్డి



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ జిల్లాలోని దాదాపు 5 మండలాలలో గ్రంథాలయాలు లేవని త్వరలోనే ఏర్పాటు చేస్తానని జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిన్ రెడ్డి అన్నారు. ప్రైవేటు విందులో పాల్గొన్న అనంతరం ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 5 మండలాల్లో గ్రంథాలయాలు లేవని నిజాంపేట మండల కేంద్రంలో త్వరలోనే గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. వారం రోజుల్లో మండల కేంద్రానికి వస్తానన్నారు. నిజాంపేట గ్రామస్తులు భవనాన్ని సమకూర్చినట్లయితే గ్రంథాలయం ఏర్పాటు చేస్తానన్నారు. తప్పకుండా 5 మండలాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తానని ఎవరు చింతించవలసిన అవసరం లేదన్నారు. గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తే నాకు కూడా సంతృప్తి కరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భవాని, నిజాంపేట మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు , మెట్టు వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

హెల్ప్ డెస్క్ ద్వారా ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-మెదక్

కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా హెల్ప్ డెస్క్ ద్వారా ప్రజావాణి దరఖాస్తుల స్వీకరించనున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల విధులు కేటాయించిన సందర్భంగా అధికారులు అందుబాటులో ఉండరని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ హెల్ప్ డెస్క్‌లో ప్రజావాణి దరఖాస్తులు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు.

ప్రయాణికులకు పనికి రాని బస్టాండ్‌లు



- శునకాల ఆవాసాలు.. కార్ల పార్కింగ్‌లు
- ప్రయాణికులకు పనికిరాని బస్టాండ్‌లు
- పుల్కల్‌లో 20 ఏండ్ల క్రితం నిర్మాణం
- రంగు రంగులతో కళకళలాడుతున్న ప్రహరీ..
- బస్టాండ్ మాత్రం కార్ల పార్కింగ్ అడ్డాగా మారిన వైనం



నవతెలంగాణ-పుల్కల్

గత కొన్ని రోజులుగా ఎండలు మండుతున్నాయి. ఉదయం 9 దాటిందంటే భానుడి భగభగలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వివిధ పనుల పైన ప్రయాణాలు సాగించే వారు.. భానుడి సెగలకు విలవిల్లాడుతున్నారు. దీనికి తోడు సరైన బస్టాండ్‌లు లేకపోవడంతో ప్రయాణికులు ఎండలోనే నిలబడి బస్సుల కోసం వేచి చూడాల్సిన దుస్థితి నెలకొ ంటున్నది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన జిల్లా కేంద్రాలు, ముఖ్య పట్టణాలు, మండల కేంద్రాల్లోనూ సరైన బస్టాండ్‌లు లేక.. ఒకవేళ బస్టాండ్‌లు ఉన్నా.. సరైన సౌకర్యాలు లేక ప్రయా ణికులు నానా అవస్థలు పడుతున్నారు. కొన్ని చోట్ల బస్టాండ్‌ల నిర్వాహణ సరిగ్గా లేకపోవడంతో.. శునకాలకు ఆవాసాలుగా.. కార్లకు పార్కింగ్‌లుగా పనికి వస్తుండడం గమనార్హం.

సంగారెడ్డి జిల్లాలోని పుల్కల్ మండల కేంద్రంలో 20ఏండ్ల క్రితం నిర్మాణం చేపట్టిన పుల్కల్ ఆర్టీసీ బస్టాండు నేడు నిరూపయోగంగా మారింది. దాంతో కొంతమంది బడా నాయకులు కార్లకు అడ్డాగా మార్చుకున్నారు. 20 ఏండ్ల క్రితం నిర్మాణం చేపట్టిన ఆర్టీసీ బస్టాండ్ నేటికీ ప్రారంభానికి నోచుకోలేదంటే అతిశయోక్తి కాదు. శిథిలావస్థకు చేరుకున్నా.. ప్రారంభం మాత్రం చేయట్లేదు. దాంతో సదరు బస్టాండ్‌లో కొంతమంది తమ కార్లను నిలుపుకోవడానికి అడ్డాగా మార్చుకున్నారు. ఆర్టీసీ బస్టాండు ముందు నుంచే నిత్యం అధికారులు తిరుగుతున్నప్పటికీ ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం ఏంటని ప్రయాణికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా





సంబంధిత అధికారులు స్పందించి.. బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో కార్లు నిలుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. శివ్వంపేటలో మోడల్‌గా అద్దాల బస్టాండ్ నిర్మించినా, పప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలు అధికారులు కల్పించలేకపోయారు. ఎండలకు అద్దాలు పగిలి పోతున్నా పట్టించుకునేవారు లేరు.

రోడ్లలపై బస్సులు నిలిపివేత..

ఆర్టీసీ బస్టాండ్ ఉన్నప్పటికి మౌళిక సదుపాయలు లేకపోవడంతో బస్సులను నడిరోడ్డులో నిలపుతున్నారు. దాంతో ఇటు ప్రయాణికులు, అటు రోడ్డుపై వెళ్తుండే వాహనదారులు తీవ్ర ఇబ్బంద ులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి మండల కేంద్రమైన పుల్కల్‌లో నిరూపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ను వినియోగంలోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బస్సు షెల్టర్లను ఆధునికరించాలి

-సమీనా, బొంతపల్లి



మండలంలోని నర్సాపూర్ -హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న బస్సు షెల్టర్లను మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలి. తాగునీరు వసతి కల్పించాలి. ఈ అంశాలపై ఇప్పటికే మున్సిపల్ అధికారులను కోరాం. తాగునీరు లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇస్పటికైనా అధికారులు స్పందించి.. బస్టాండ్‌లో మౌలిక వసతులు కల్పించాలి.

నవతెలంగాణ-గుమ్మడిదల

వీధి కుక్కలకు నిలయంగా మారాయి

-పద్మ, గుమ్మడిదల మండలం



బస్సు షెల్టర్లు కుక్కలకు నిలయంగా మారాయి. మున్సిపల్ కార్మికులు బస్ షెల్టర్లను శుభ్రం కూడా చేయడం లేదు. దాంతో హైదరాబాద్, నర్సాపూర్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఎండలోనే రోడ్లపై నిల్చోవాల్సి వస్తోంది. బస్టాండ్‌లో వాహనాలు పార్కింగ్ చేసేవారిపై చర్యలు తీసుకోవాలి.

నవతెలంగాణ-గుమ్మడిదల

బస్సు షెల్టర్ లేక ప్రజలు ఇక్కట్లు

న్యాల్కల్ మండల పరిధిలోని మిర్జాపూర్ (బి), గంగ్వార్, ముంగి, ప్రధాన చౌరస్తాల వద్ద బస్సు షెల్టర్లు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండల్లో నిలబడి బస్సుల కోసం వేచి చూస్తున్నామని వారు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి.. బస్టాండ్‌లు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

నవతెలంగాణ-న్యాల్‌కల్

మూత్రశాలలు లేక ఇబ్బందులు పడుతున్నారు

నారాయణగారి వినోద్ కుమార్. శివ్వంపేట.



మండల కేంద్రమైన శివ్వంపేట అద్దాల బస్టాండ్ వద్ద మూత్రశాలలు లేకపోవడంతో మహిళలు, ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ఏర్పాటు చేయాలి.

బస్టాండ్ అద్దాలన్నీ పగిలిపోతున్నాయి.

లస్కర్ ఆంజనేయులు. శివ్వంపేట.



అద్దాల బస్టాండ్ ముందు భాగం, వెనకాల ఉన్న అద్దాలన్నీ పగిలిపోతున్నాయి. అధికారులు పట్టించుకోవడం లేదు. ఎండల వేడిమికి ప్రయాణికులు బస్టాండ్‌లో ఉండలేకపోతున్నారు. ఫ్యాన్లు ఏర్పాటు చేయాలి.

నవతెలంగాణ-గుమ్మడిదల

సంక్షేమ హాస్టల్లో మెనూ పకడ్బందీగా అమలు చేస్తున్నాం

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు

నవతెలంగాణ-మెదక్



జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలో మెనూ పగడ్బందీగా అమలు చేయడం హర్షనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం మెదక్ మండలంలో రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా కలెక్టర్ వంట కొరకు వినియోగిస్తున్న కూరగాయలను, పప్పు దినుసులను పరిశీలించారు. విద్యార్థినీలతో మాట్లాడారు. భోజనం రుచికరంగా ఉంటున్నదా, మెనూ ప్రకారం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సంక్షేమ పాఠశాలలు వసతి గృహాల్లో మెనూ సమర్థవంతంగా అమలవుతుందని తెలిపారు. విద్యార్థుల పట్ల తమ స్వంత పిల్లల్లా శ్రద్ధ వహిస్తూ, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు. సమయానికి ఆహారం, నిద్ర అవసరమని అప్పుడే ఆరోగ్యంగా ఉంటామన్నారు. తద్వారా విద్యపై ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జూనియర్ కళాశాల వార్షికోత్సవం



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రం లోని ప్రభత్వ జూనియర్ కళాశాల 12వ వార్షికోత్సవాన్ని ప్రిన్సిపాల్ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రధాన ఉపాధ్యాయుడు, అధ్యాపక బృందం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వార్షికోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరం నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదివి జరగబోయే వార్షిక పరీక్షలలో ఉత్తమ ప్రదర్శన కనబరచి అత్యుత్తమ ఫలితాలను పొందాలని, గత ఏడాది వార్షిక పరీక్షలలో ఫలితాలలో జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచిన కళాశాలను ఈ ఏడు మొదటి స్థానంలో నిలపాలన్నారు. ఉత్తమ ఫలితాలతో ఉన్నతమైన ఉద్యోగాలు, ఉన్నతమైన జీవితాలు లభిస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలను పొందడానికి కళాశాల అధ్యాపక బృందం ఎల్లప్పుడూ విద్యార్థులకు తమ తోడ్పాటును అందిస్తుందని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని, విద్యార్థులు కూడా తమ వంతు కృషి పట్టుదలతో చేసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఇంటర్ చదువులు పూర్తి చేసుకుంటున్న ద్వితీయ సంవత్సర విద్యార్థులకు మంచి మార్కులు సాధించి పెద్ద పెద్ద కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి సీట్లు రావాలని, జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కళాశాల ఉపాధ్యాయ బృందం కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మెదక్ విజయ డైరీ స్కాంపై పూర్తి విచారణ చేపట్టాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఏ. బాల్ రాజు

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



మెదక్ విజయ పాల డైరీ స్కాంపై పూర్తి విచారణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు బాలరాజ్ అన్నారు. ఆదివారం తొగిట గ్రామానికి చెందిన బాధితుడు దుర్గాప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ విజయ డైరీ పాల కేంద్రానికి సంబంధించిన గత నెలలో తొమ్మిదో తేదీన జరిగిన రూ.24 లక్షల లూటీ స్కాంపై సమగ్ర విచారణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డిమాండ్ చేశారు. హవేలి ఘనపూర్ మండలం తొగుట గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ నిరుపేద కుటుంబానికి చెందిన వాడని అతనిపై విజయ పాల డైరీ మేనేజర్ రజిత డబ్బులు దొంగలించాడని మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టడం జరిగిందని, ఆ తర్వాత దుర్గ ప్రసాద్ కుటుంబంపై దాడి జరగడం శోచనీయమన్నారు. డబ్బులు దొంగలించిన అసలు బినామీ నేరస్తులను వదిలిపెట్టి డైరీలో పని చేస్తున్న దుర్గాప్రసాద్‌పై మెదక్ టౌన్ పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించి హింసించారని పేర్కొన్నారు. మేనేజర్ రజిత ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం అసలు నేరస్తుల పేర్లు లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కారణంగా దుర్గాప్రసాద్ గతంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. మెదక్ జిల్లా పోలీసులు బాధ్యతాయుతంగా పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరిపించి పోలీసులు విజయ డైరీ కుంభకోణాన్ని వెలికి తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గరుగుల శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి అయ్యవారి లక్ష్మణ్, నాయకులు గట్టయ్య ప్రశాంత్, దుర్గయ్య, సిద్ధిరాములు, నర్సింలు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రగతిశీల రైతుల అనుభవ పర్యటన

నవతెలంగాణ-నార్సింగి





మెదక్ జిల్లా కృషి విజ్ఞాన్ కేంద్రం తునికిలో సెహగల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రగతిశీల రైతుల అనుభవ పర్యటన ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల నుంచి 48 మందితో విజయవంతంగా నిర్వహించారు. ఎమ్ఐఎస్ ఫీల్డ్ స్పెషలిస్ట్ ప్రజ్ఞ సిరి నేతృత్వంలో ఫీల్డ్ అసిస్టెంట్ మిథిలేష్ కుమార్, రాఘవేందర్, విక్రాంత్, కావ్య, చాంద్ బాషా సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యటనలో శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రవికుమార్ పంటల వైవిధ్యం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మితమైన ఎరువుల, పురుగుమందుల వాడకం, సేంద్రియ వ్యవసాయం ప్రాధాన్యత వంటి అంశాలపై రైతులకు వివరంగా అవగాహన కల్పించారు. మితంగా ఎరువులు, మందులు వాడటం వల్ల నేల సారవంతంగా ఉంటుందని, వ్యయాన్ని తగ్గించుకోవచ్చని చెప్పారు. అనంతరం ఫీల్డ్ మేనేజర్ భూపతి నేతృత్వంలో రైతులకు ఆలోవేరా సాగు, సుగంధ పంటలు, వర్మీ కంపోస్ట్, అజోల్లా, శాస్త్రీయ వరి సాగు, కూరగాయలు, ఆకుకూరల సాగు తదితర యూనిట్లను ప్రత్యక్షంగా చూపించి, వాటి ప్రయోజనాలు వివరించారు. ఈ సందర్భంగా రైతులు శాస్త్రవేత్తలతో ప్రశ్నలు అడిగి తమ సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ పర్యటన ద్వారా రైతులు కొత్త వ్యవసాయ పద్ధతులు, పర్యావరణ హిత సాగుపై అమూల్యమైన జ్ఞానం పొందారని, రైతుల భవిష్యత్ వ్యవసాయ విధానాల్లో మార్పు తీసుకురావడానికి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడం పట్ల ప్రాజెక్టు లీడ్ కెళ్ల గౌతం హర్షం వ్యక్తం చేశారు. అవగాహన కార్యక్రమం ఏర్పాటు పై రైతులు సెహగల్ ఫౌండేషన్ మరియు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పరివర్తన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పెద్దగొట్టిముక్కుల కంపెనీలో దొంగతనం

నిందితులను అరెస్ట్ చేసిన శివ్వంపేట పోలీసులు

నవతెలంగాణ-శివ్వంపేట



జల్సాలకు అలవాటు పడి కంపెనీలో దొంగతనం చేసిన కేసులో ఆదివారం నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ ముసాపేట నివాసి మండెపూడి కిరణ్ కుమార్ గత ఐదు సంవత్సరాల నుంచి మండలంలోని పెద్దగొట్టిముక్కుల శివారులో భవ్యాస్ పార్మాస్యుటికల్స్ కంపెనీ నిర్వహిస్తున్నాడని, ప్రతిరోజూ మాదిరిగానే కంపెనీలో పని ముగించుకుని ఇంటికి వెళ్లిన కిరణ్ కుమార్‌కు కంపెనీ ఇంచార్జి బ్రహ్మారెడ్డి ఫోన్ చేసి వెనక గేటు నుండి కంపెనీలోకి నలుగురు వ్యక్తులు అక్రమంగా చొరబడి అందులో ఉన్న వంద కిలోల వరకు ఇనపసామాను, 30 మీటర్ల కేబుల్ వైర్‌ను ఎత్తుకెళ్తుండగా, తాను దొంగలను పట్టుకునే ప్రయత్నం చేశానని తెలుపగా అక్కడి వచ్చి చూడగా, దొంగతనం జరిగింది వాస్తవమేనని పోలీస్ స్టేషన్‌కు వచ్చి కిరణ్ కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామని ఎస్ఐ తెలిపారు. జల్సాలకు అలవాటు పడిన సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల గ్రామానికి చెందిన వెంకటేష్, ఆంజనేయులు, బ్రాహ్మాచారి, దర్మేందర్ కలిసి పెద్దగొట్టిముక్కుల కంపెనీలో దొంగతనం చేసినట్లు గుర్తించి, నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు.

విహారయాత్రకు హైస్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-వెల్దుర్తి



విహారయాత్ర వలన విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందిస్తుందని వెల్దుర్తి హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య అన్నారు. ఆదివారం తెల్లవారు జామున మండల కేంద్రంలోని హై స్కూల్ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి నుండి పదో తరగతి వరకు గల విద్యార్థులు ప్రభుత్వ ఖర్చులతో విహారయాత్రకు బయలుదేరారు. ఈ విహారయాత్రలో వరంగల్ జిల్లాలోని వేయి స్తంభాల గుడితోపాటు ఇతర సందర్శన స్థలాలను చూపెడతారని ఆయన తెలిపారు. ఈ యాత్ర వలన విద్యార్థు లో విజ్ఞానం పెంపుతుందని చెప్పారు

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

నవతెలంగాణ-శివ్వంపేట



ఇంట్లో నుంచి వెళ్లిన వ్యక్తి కనిపించకుండా పోయిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఎఎస్ఐ శ్రీనివాస్ కథనం ప్రకారం మండలంలోని తాళ్లపల్లి తాండకు చెందిన దనావత్ రాంచందర్ (37), విజయ దంపతులు. రాంచందర్ కూలీ పనులు చేస్తుండగా అతని భార్య తాళ్లపల్లి తండాలో అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తోందని తెలిపారు. ఈనెల 11న ఇంట్లో రాంచందర్ ఒక్కడే ఉండగా, శివ్వంపేటలో పని ఉందని అతని భార్య విజయ ఇంటి నుంచి వచ్చేసిందని తెలిపారు. పనులు ముగించుకొని ఇంటికి వెళ్లిన విజయకు తన భర్త రాంచందర్ కనబడక పోయే సరికి అతనికి ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వచ్చిందని, తన కుటుంబసభ్యులతో కలిసి చుట్టుపక్కల ప్రాంతాలలో, తెలిసిన వారి దగ్గర, బంధువుల వద్ద వెతికినా తన భర్త ఆచూకీ దొరకలేదని విజయ పోలీస్ స్టేషన్‌కు వచ్చి పిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. రాంచందర్ ఎవరికైనా కనబడితే, ఆచూకీ దొరికినగాని ఎస్ఐ ఫోన్ నెంబర్ 87126 57930 కు సమాచారం అందించాలని సూచించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు ఆహ్వాన పత్రిక



నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ఫిబ్రవరి 23వ తేదీన యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగే మల్లన్న జాతరకు హాజరు కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు యాదవ సంఘం సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, యాదవ సంఘం సభ్యులు పోచయ్య, శ్రీశైలం, గంగ మల్లు , మల్లయ్య, యాదయ్య, బిక్షపతి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

హాజరైన మాధవానంద సరస్వతి స్వామి, మెదక్ మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-పాపన్నపేట:

జీవన ప్రక్రియ..సాక్షాత్తు పరమాత్మ ప్రక్రియ అని రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. సంస్థాన్ పాపన్నపేటలో ప్రసన్నాం జనేయ స్వామి పునఃప్రతిష్ట ఉత్సవాలు మూడు రోజులు వైభవంగా జరిగాయి. మాఘ చవితి పురస్క రించుకొని ఆదివారం ఆలయంలో దేవత పూజలు వేద బ్రాహ్మణులు శిలాంకోట ప్రవీణ్ శర్మ ఆధ్వర్యం లో..అనంతచార్య అరవింద శర్మ, శ్రీ నికేతన్ శర్మ, దిగంబర శర్మ, విశ్వనాథం శర్మ నవీన్ శర్మ పూజలు నిర్వహించారు. ధ్వజ స్తంభం ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, పూర్ణహుతి హెూమం చేశారు. రంగంపేట పీఠాది పతి మాధావానంద సరస్వతి స్వామి హాజరయ్యారు. యంత్ర ప్రతిష్ట, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడారు. సమయం చాలా విలువైనదన్నారు. శ్రీరాముని జీవితం ఆదర్శమ న్నారు.ఈ ఉత్సవాల్లో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, బారాస రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. కాగా మధ్యాహ్నం కూరగాయల మార్కెట్ భవనంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. రాజా రాజేశ్వరి సేవా సమితి భక్తులకు సేవలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-మెదక్

నూతన వధువరులను ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ఆశీర్వదించారు. ఆదివారం మెదక్ జిల్లా హవేలిఘనపూర్ మండలం కూచన పల్లి గ్రామానికి చెందిన ఈర్ల లక్ష్మీనారాయణ-లక్ష్మిల రెండవ కుమారుడు నవీన్ స్వాతిల వివాహం మాయ గార్డెన్‌లో జరిగింది. వివాహానికి ఆయన హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ జండ కాడి దేవాగౌడ్, మాజీ వార్డు సభ్యులు యాదగిరి, ఈర్ల రమేష్, విరప్ప, వెంకా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ కులం తెలియదనడం సిగ్గు చేటు


నవతెలంగాణ-మెదక్

రాహుల్ గాంధి కులం తెలియదనడం సిగ్గు చేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మోల్ సాబ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ త్వరలోనే భూస్థాపితం అవుతుందన్నారు. పట్టణంలోని గుల్షన క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ పాలకులు అభివృద్ధిని మర్చిపోతున్నారని బిజెపి కులాల కోసం పాకలాడుతుందని ఆయన ఘాటుగా విమర్శించారు. అన్ని వర్గల కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటం వారికి నచ్చడం లేదన్నారు.

కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన నాయకులు

నవతెలంగాణ-శివ్వంపేట : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆదివా రం శివ్వంపేట మండలం పిల్లుట్ల బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మెదక్ జిల్లాలోనే పార్టీకి ఒక పట్టున్న గ్రామంగా పిల్లుట్ల ఉందన్న విషయాన్నీ కేంద్ర మంత్రికి వివరించినట్లు బీజేపీ గ్రామకమిటీ అధ్యక్షులు బొంది శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుని పార్టీ సత్తా చాటలని కిషన్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించి నట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మండల పార్టీ ప్రధానకార్యదర్శి గుల్లయ్యగారి సుదర్శన్, ఆలయ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పిల్లి శంకర్, బండారి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నర్సింహ స్వామి కళ్యాణానికి పట్టు వస్త్రాలు



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలంలోని బి కొండాపూర్ గ్రామం సమీపాన సింగరాయకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ మహెూత్సవాలు జరుగుతున్నాయి, ఆదివారం స్వామివారి కల్యాణ మహెూత్సవం వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహెూత్సవానికి గ్రామస్తుడైన బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. అలాగే దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేశారు. స్వామి వారి ఆశీస్సులతో చుట్టుపక్క గ్రామాల ప్రజలు, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలు, పాడిపంటలు, అందరూ మంచిగ ఉండాలని కోరుకుంటున్నామని, రంగయ్యగారి రాజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోశల బాలనర్సు, ఎంపిటిసి గూటం నవీన్, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న డా.ఉజ్వల్ రెడ్డి

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి.. వారికి సేవ చేయడమే తన మొదటి కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్‌రావు పాటిల్, పి.నర్సింహారెడ్డి, సీడీసీ చైర్మెన్ మహ్మద్ అబ్దుల్ ముబీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్,మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, భీమయ్య,హుగ్గెల్లి రాములు ,ఇమామ్ పటేల్,శ్రీకాంత్ రెడ్డి, అరుణ్ కుమార్,అశ్విన్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

2

సంగారెడ్డి

సోమవారం | 17 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

కేసీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన పలువురు

నవతెలంగాణ-జహీరాబాద్



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా కార్పొరేషన్‌ల మాజీ చైర్మెన్‌ల ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ పార్కులో ఆదివారం మొక్కలు నాటినట్టు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై నరోత్తం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు జోగినపల్లి సంతోష్ హాజర య్యారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు, వివిధ కార్పొరేషన్ ల మాజీ చెర్మెన్‌లు దేవిశ్రీప్రసాద్, రాజు సాగర్, మఠం భిక్షపతి, రజని సాయి చంద్, బాల్ రాజ్, రాకేష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ తహసీల్దార్ రాధ బదిలీ

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మండల తహసీల్దార్ రాధపై బదిలీ వేటు పడింది. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా తహసీల్దార్ రాధను జోగులాంబ గద్వాల్ జిల్లాకు బదిలీ చేస్తూ సీసీఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. అమీన్‌పూర్ గ్రామస్తులు హైకోర్టులో చేసిన ఫిర్యాదు మేరకు తహసీల్దార్ రాధను వెంటనే రిలీవ్ చేయాలంటూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు అందాయి.



వివాహా వేడుకల్లో పాల్గొన్న నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని ఖాసింపూర్ గ్రామానికి చెందిన పెద్దదొడ్డి శ్రీనివాస్‌రెడ్డి కుమార్తె వివాహం జహీరాబాద్ పట్టణంలోని మాంకాల్ బంకేట్‌హాల్‌లో ఆదివారం జరిగింది. ఈ వేడుకలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం పాల్గొని.. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు రవీందర్‌రెడ్డి, యం. జైపాల్,విఠల్, నర్సింహారెడ్డి, చెంగల్ జైపాల్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న సాగర్ శెట్కార్

నవతెలంగాణ-మనూర్

మండలంలోని తోర్నల్ గ్రామానికి చెందిన శివయ్య స్వామి నూతన గృహప్రవేశ వేడుకకు యువనేత సాగర్ శెట్కార్ హాజరయ్యా రు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ షెట్కార్‌ను శివయ్య స్వామి కుటుంబ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సుభాష్ పాటిల్, మల్లికార్జున్ పాటిల్, గ్రామస్థులు పాల్గొన్నారు.



దశదిన కార్యక్రమంలో పాల్గొన్న చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-మనూర్

నాగలిగిద్దా మండలంలోని ఏస్గి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు న్యాయవాది బి.కిషన్ రావు దశ దిన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఆ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని.. చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. వారి వెంట గుండెరావు, అంజిరెడ్డి, రాజు గ్రామస్తులు ఉన్నారు.



స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల సాయం

నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని శివంపేటజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997-98పదో తరగతి బ్యాచ్‌కి చెందిన ఎండి నయీం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న అతని చిన్ననాటి స్నేహితులు, పదో తరగతి బ్యాచ్‌మేట్స్ అందరూ నయీం అంతిమయాత్రలో పాల్గొన్నారు. అంతేకాకుండా ఆదివారం నయీమ్ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి రూ.36,000,50కిలోల సన్నబియ్యాన్ని అందజేశారు.



అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

నవతెలంగాణ-కల్హేర్

అనుమానాస్పదంగా కుంటలో నీట మునిగి వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కల్హేర్ మండలంలోని మీర్ఖాన్‌పేట గ్రామంలో శనివారం రాత్రి జరిగింది. కల్హేర్ ఎస్సై వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం..మీర్ఖాన్‌పేట గ్రామానికి చెందిన కూలి నాగయ్య (58) వ్యవసాయ పనులు, కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించే వాడు. శనివారం రాత్రి 9 గంటల సమయంలో ఇంట్లో భోజనం చేసి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆదివారం ఉదయం అతని కుటుంబ సభ్యులు నాగయ్య ఆచూకీ కోసం గ్రామంలో వెతకగా.. వారి వ్యవసాయ పొలానికి దగ్గరలో ఉన్న నాగని కుంటలో నీటిలో మునిగి శవమై తేలినట్టు గుర్తించారు. నాగయ్య మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కల్హేర్ ఎస్సై వెంకటేశం.. సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి కుటుంబ సభ్యుల డిమాండ్ మేరకు పోలీస్ డాగ్ స్క్వాడ్ రప్పించారు. అనంతరం పోలీస్ డాగ్ చుట్టుపక్కల ప్రాంతంలో తిరిగి గ్రామంలోకి తిరిగి వెళ్లింది. తర్వాత మృతదేహానికి పంచనామ నిర్వహించి అతని భార్య లక్ష్మి, కుమారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం ఖేడ్ ప్రాంత ఆసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.

పాత సీసాలు.. కొత్త ధరలు



పాత మద్యం బాటిళ్లపైనే కొత్త ధరల వసూలు..

నవతెలంగాణ-పుల్కల్

మండల కేంద్రమైన పుల్కల్‌తో పాటు మండల పరిధిలోని సింగూరు గ్రామంలో గల వైన్స్‌ల్లో పాత మద్యం బాటిళ్లపైనే నూతన ధరలను వసూలు చేస్తున్నారు. మద్యం ప్రియుల వద్ద ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నట్టు విమర్శలు వస్తున్నాయి. పాత మందు బాటిళ్లపై కొత్త ధరల రేట్లు లేకుండానే.. పెరిగిన ధరలను మందు ప్రియుల నుంచి వసూలు చేస్తున్నారు. సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారుల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడంతోనే వైన్స్ వ్యాపారస్తులు ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు..

మద్యం దుకాణాలల్లో అక్రమాలు జరగకుండా చూడాల్సిన ఎక్సైజ్ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సీసాలపై పాత ధరలు ఉన్నప్పటికీ వైన్స్ వ్యాపారాస్తులు మాత్రం మద్యం ప్రియుల నుంచి ఎక్కువ డబ్బులు వసూళ్లు చేస్తున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని మద్యం ప్రియులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబందితా అధికారాలు స్పందించి అధిక ధరలు వసూళ్లు చేస్తున్న వైన్స్ వ్యాపారస్థులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



కేసీఆర్ జన్మదినం సందర్భంగా..
కోటి వృక్షార్చనలో బిక్షపతి

నవతెలంగాణ- జోగిపేట

నేడు(సోమవారం) మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఆదివారం జలగం వెంకటరావు పార్కులో మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ పిలుపుమేరకు కోటి వృక్షార్చన కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మఠం బిక్షపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు ముందస్తుగా తెలిపారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-సంగారెడ్డి

టీజెస్ నాయకుడు కుమ్మరి సాయిలు కుమార్తె సంధ్య వివాహ వేడుక ఆదివారం సంగారెడ్డిలో జరిగింది. ఈ వేడుకకు టీజెస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరైజ.. నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ వివాహ వేడు కల్లో కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి, టీపీటీఫ్ మాజీ అధ్యక్షులు టీజెఏసీ చైర్మెన్ వై.అశోక్ కుమార్, టీజెస్ జిల్లా అధ్యక్షులు తుల్జరెడ్డి, టీ జెఏసి కో ఆర్డినేటర్, శ్రీధర్ మహేంద్ర, టీజెస్ నాయకులు ఆశప్ప, టీ జెఏసి నాయకులు మల్లయ్య, ఎంజి అన్వర్, మంజీరా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మానయ్య, మల్లయ్య



అందోల్ కృష్ణ, పోచయ్య, శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ పట్టణంలో భారీ చోరీ

ఏటీఎం ధ్వంసం చేసి రెండున్నర లక్షలు అపహరణ

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలోని భవాని మందిర్ వద్ద గల ఎస్బిఐ బ్యాంకుకు చెందిన ఏటీఎంలో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఏటీఎంను ధ్వంసం చేసి అందులోని రెండున్నర లక్షలను దొంగ లించినట్టు జహీరాబాద్ ఎస్సై కాశీనాథ్ తెలిపారు. దుండగులు పక్కా ప్రణాళిక ప్రకారం గ్యాస్ కట్టర్లు, రాడ్లు తీసుకువచ్చి ఏటీఎంను ధ్వంసం చేసి చోరీకి పాల్పడ్డారని ఎస్ఐ చెప్పారు. చుట్టుపక్కల సీసీ కెమెరాలను పరిశీలించి దుండగులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. బ్యాంకు అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామన్నారు.

అమీన్‌పూర్‌లో వ్యక్తి దారుణ హత్య

ఇన్సూరెన్స్ కోసం సొంత బావమరిది ఘాతుకం

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. ఇన్సూరెన్స్ మాఫీ అవుతుందని సొంత బావనే బావమరిది గొంతు నులిమి హత్య చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అమీన్‌పూర్‌లో నివాసముంటున్న బానోతు గోపాల్ నాయక్(42)ను తన సొంత బావమరిది నరేష్ నాయక్, తన మేనమామ దేవీసింగ్‌తో కలిసి అమీన్‌పూర్ పరిధిలోని శ్మశాన వాటికకు తీసుకెళ్లాడు. అక్కడి పొదల్లో తన మేనమామ దేవీసింగ్‌తో కలిసి సొంత బావను హత్య చేశాడు. మృతదేహాన్ని అమీన్‌పూర్ పరిధిలోని స్మశాన వాటికలోనే వదిలి వెళ్లారు. ఇటీవల బావ, బామ్మర్ది కలిసి జేసీబీ వాహనాన్ని కొనుగోలు చేశారు. బావను హత్య చేస్తే అతని పేరుపై ఉన్న జేసీబీ ఇన్స్‌రెన్స్ మాఫీ అవుతుందని హత్య చేశారు. కాగా వారి స్వగ్రామం మెదక్ జిల్లా పాపన్నపేట్‌కు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్ చెరు ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. మృతుడి కుమారుడు సుధీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తండ్రిపై దాడిని అడ్డుకోబోయి కూతురు మృతి

నవతెలంగాణ-మునిపల్లి



ఓ ఖాళీ స్థలంలో మూత్ర విసర్జన చేయడంతో స్థల యజమాని ఓ వ్యక్తిపై దాడికి పాల్పడ్డాడు. తండ్రిపై జరుగుతున్న దాడిని ఆయన పదిహేనేండ్ల కూతరు అడ్డుకోవడానికి ప్రయత్నించగా.. ఆమెపై కూడా దాడి చేశారు. దీంతో తీవ్ర గాయాలపాలైన ఆమె.. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. ఈ ఘటన మునిపల్లి మండలం అంతారం గ్రామంలో జరిగింది. మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. అంతారం గ్రామానికి చెందిన ఇస్మాయిల్ అనే వ్యక్తి ఓ ఖాళీ స్థలంలో మూత్ర విసర్జన చేశాడు. అయితే తమకు చెందిన ఖాళీ స్థలంలో ఎందుకు మూత్ర విసర్జన చేశావని అదే గ్రామానికి చెందిన వీరారెడ్డి, విజయరెడ్డిలు ఇస్మాయిల్ పై ఈనెల 11వ తేదీన దాడికి పాల్పడ్డారు. ఈ దాడిని అడ్డుకో బోయిన అతని కూతురు అలియా బేగం పై కూడా వారు దాడి చేశారు. దాంతో ఆ బాలికకు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించి ఐదు రోజు లుగా చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో పరిస్థితి విషమించి.. ఆదివారం రోజున ఆలియా బేగం(15) మరణించింది. దాంతో అలియా బేగం తండ్రి ఇస్మాయిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు. కాగా మృతురాలు ఆలియా బేగం కంకోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉర్దూ మాధ్యమంలో పదో తరగతి చదువుతున్నది.

సకాలంలో పన్నులు చెల్లించాలి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పన్నులు సకాలంలో చెల్లించి బొల్లారం పట్టణాభివృద్ధికి తోడ్పాటు అందించాలని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ఆదేశాలతో ఆదివారం బొల్లారం మున్సిపాల్టీలో మున్సిపల్ టాక్స్ కలెక్షన్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ ఆస్తి పన్నులు వసూలు చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జెన్నెక్స్ లాబొరేటరీస్ తరపున ఐడిఏ ఇండస్ట్రియల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రాయుడు రూ. 1,72,000 చెక్కు రూపంలో ఆస్తి పన్నును మున్సిపాల్టీకి చెల్లించారు. వారితోపాటగా మున్సిపాలిటీలోని పలు ఆస్తి పన్ను చెల్లింపు దారులు ముందుకు వచ్చి ఆస్తి పన్నులు చెల్లించారు. వాస్తవానికి ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే అనగా ఏప్రిల్ మాసంలోనే ఆస్తి పన్నులు చెల్లించాల్సి ఉంటుందని, ఆలస్యం చేస్తే ప్రతి నెలా అదనంగా 2శాతం అపరాధ రుసుం జరిమానా రూపంలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ అదనపు చెల్లింపు బారిన పడకుండా మున్సిపాలిటీ పరిధిలోని పరిశ్రమల యజమానులు, గృహ యజమానులు, ఇతర ఆస్తులు కలిగి ఉన్న యజమానులు అందరూ ముందుకు వచ్చి ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించాలని కోరారు. పన్నులు చెల్లించడంలో నిర్లక్ష్యం వహించిన వారికి నోటీసులు, ఆస్తుల జప్తు వారెంట్లు, జారీ చేయడం ద్వారా ఆస్తులు జప్తు చేయడం మరియు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ ప్రజలందరూ మున్సిపల్ సిబ్బందికి సహకరించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సకాలంలో ఆస్తి పన్ను లు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ నరసింహులు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

సేవకు మారుపేరు వాసవి క్లబ్

నవతెలంగాణ-కొండాపూర్



సేవకు మారుపేరు వాసవి క్లబ్ అని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కటకం శ్రీనివాస్ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొల్లులో ఆదివారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ చేతుల మీదుగా 2025 సంవత్సరానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా కటకం శ్రీనివాస్ నియామక పత్రాన్ని తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వాసవి క్లబ్ కుటుంబంలో 2016 సంవత్సరం నుండి వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ.. నేడు ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నా రు. ఆర్యవైశ్యులు ఎవరైనా చనిపోతే వారి ఇంటికెళ్లి అంత్యక్రియలు, అనంతరం భోజనం ఏర్పాటు చేయడం, పేద విద్యార్థులకు పుస్తకాలు, నిరుపేదలకు ఉచిత బియ్యం, మహిళలకు కుట్టు మిషన్ లాంటి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు చెప్పారు. వాసవి క్లబ్ కుటుంబంలో చేరటా నికి.. ఇంటర్నేషనల్ స్థాయికి చేరుకున్న ందుకు తోపాజి అనంత కిషన్, చంద శ్రీధర్ కారణమని.. ఈ సందర్భంగా వాసవి క్లబ్ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కందుల కొనుగోలుకు ఆన్‌లైన్ తంటాలు

- సాగు వివరాల ఆన్‌లైన్‌లో పత్తి మాత్రమే నమోదు..
- అంతర పంటగా వేసిన కందులు విక్రయించేందుకు రైతుల పాట్లు..

నవతెలంగాణ-మనూర్

నాగలిగిద్దా, మనూర్ మండలాల్లో ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించింది. అయినప్పటికీ కొందరు రైతులు కందులను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించలేక నానా అవస్థలు పడుతున్నారు. చాలా మంది రైతులు పత్తి పంటలో కందులు కూడా పండించారు. అయితే సాగు పంటల ఆన్‌లైన్ నమోదు అప్పుడు కేవలం పత్తి పంటను మాత్రమే అధికారులు నమోదు చేశారు. అయితే కంది సాగు చేసిన రైతులు ఎకరానికి మూడు క్వింటాళ్ల చొప్పున మాత్రమే విక్రయించుకోవాలి. కాగా ఈ యేడాది కంది పంటల దిగుబడి ఎక్కువగా ఉంది. దాంతో అధికంగా దిగుబడి వచ్చిన రైతులు కందులు ఎలా విక్రయించాలో అర్థంకాక నానా ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలకు ఉదయం వచ్చి సాయంత్రం వరకు ఖాళీగా కూర్చొని వెళ్లిపోతున్నారు. కొనుగోలు కేంద్రాలు తెరిచినా రైతులకు మాత్రం లాభం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయట మార్కెట్‌లో కందుల ధర కూడా తగ్గిందని.. దాంతో ఏమి చేయలేక రైతులు ఆందోళన చెందుతున్నారు. కాబట్టి పండిన పంటను మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.

ఐఎంఏ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం



నవతెలంగాణ-సంగారెడ్డి

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంగారెడ్డి కొత్త కార్యవర్గం (2024-26) ప్రమాణ స్వీకారం మహోత్సవాన్ని ఆదివారం ఘన ంగా నిర్వహిం చారు. రాష్ట్ర ఐఎంఏ కార్యవర్గ సభ్యులు సీనియర్ వైద్యులు సమక్షంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టారు. సంగారెడ్డి కొత్త కార్యవర్గం అధ్యక్షులుగా డా.కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎస్. ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా, ఖజాంచి డా.హరినాథ్, 2025-26కు అధ్యక్షులుగా డాక్టర్ రాజు గౌడ్, ఉపాధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షురాలు, డా. ఉషా, సంయుక్త కార్యదర్శిగా డా. సురేష్ కుమార్, డా.జ్యోతి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా డా.కిరణ్ కుమార్, ఎస్. ఆనంద్ మాట్లాడుతూ.. సభ్యత్వం పెంపుదల, ఉచిత వైద్య శిబిరాలు, నైతిక వైద్య ప్రవర్తన ప్రోత్సాహం, ప్రజా రోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. వైద్యసేవల అభివృద్ధికి సమాజానికి మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ సంగారెడ్డి సీనియర్ వైద్యులు డా. శ్రీహరి, డా. విజయనిర్మల, డా. శ్రీధర్, డా. వెంకట్, డా.స్వామిదాస్, డా. రహీమ్ పాల్గొన్నారు.

కన్నుల విందుగా బోనాల ఊరేగింపు

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని చినిగేపల్లి గ్రామంలో బీరప్ప జాతర అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. గ్రామం నుంచి పుర వీధుల గుండా ఆలయం వరకు ఆదివారం ప్రతీఇంటి నుంచి నైవేద్యాలతో బోనాల ఊరేగింపు చేశారు. డప్పు చప్పులతో, పోతురాజుల విన్యాసాలతో, గొల్ల కురుమ వేషధా రణలతో, ఆటపాటలతో సందడిగా ఊరేగింపు సాగింది. ప్రజలు తరలివచ్చి బీరప్ప దేవతలకు మొక్కులు చెల్లించు కున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని.. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతీయేటా బీరప్ప జాతర ను నిర్వహిస్తున్నారు. అనంతరం అన్నదాన ప్రసాదం అంద జేశారు. జాతరలో భాగంగా నేడు(సోమవారం) బీరప్ప లగ్న కార్యక్రమం జరగనున్నదని కురుమ సంఘం సభ్యులు తెలిపారు.

అర్షద్ జమా పటేల్‌ను పరామర్శించిన నసీముద్దీన్ పటేల్

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ మండలంలోని మార్గే గ్రామ ప్రతినిధి, సర్పంచ్ మహ్మద్ అర్షద్ జమా పటేల్ ఆరోగ్యం క్షీణించడంతో.. కర్నాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లాకు చెందిన జడ్పీ చైర్మెన్ మహమ్మద్ నసీం పటేల్, బి కే ఎస్ కే ఎల్ చైర్మన్ మనక్ అలీలు ఆదివారం పరామర్శించారు. జహీరాబాద్ పట్టణంలోని బృందావన్ కాలనీలో గల ఆయన నివాసానికి చేరుకొని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ బాసిత్, అక్రమ్ పటేల్, ఆఫీస్ ముబీన్, మహమ్మద్ అజ్మేరి తదితరులు పాల్గొన్నారు.

డప్పూర్‌లో రెండోరోజు ఉర్సు ఉత్సవాలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని డప్పూర్‌లో హజ్రత్ పీర్ గైబ్ సాహెబ్ దర్గా ఉర్సు ఉత్సవాలు రెండోరోజైన ఆదివారం ఆసక్తికరంగా సాగింది. ఉర్సు ఉత్సవ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల గుండా సర్కారీ సందల్ ఊరేగింపును దర్గా గుట్ట వరకు తీసుకెళ్లి.. తమ మొక్కులు చెల్లించుకున్నారు. నైవేద్యాలతో, దట్టీలతో ప్రార్థన చేసి సమర్పించారు. చుట్టుపక్క గ్రామాల ప్రజలు పెద్దఎత్తున విచ్చేసి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాత్రి ఖవాలి



మజ్మ ఆటపాటలతో ఆనందంగా గడపనున్నారు.

జోగిపేట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షునిగా లక్ష్మణ్

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మార్కండేయ స్వామి దేవాలయం ఆవరణలో పద్మశాలి సంఘం కుల పెద్దల సమావేశం నిర్వహించారు. అధ్యక్షులుగా నన్నే లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా కోషికే సత్యం, సంఘం బాలరాజ్, ప్రధాన కార్యదర్శులుగా పద్మ సుధీర్, పద్మ అనంత రాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటనర్సు రమేష్, కోశాధికారీగా బోడ నందీశ్వర్ సహాయ కోశాధికారిగా పులగం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా కోషికే రాజశేఖర్, బొడ్డు రామకృష్ణ, పులగం నాగరాజ్, గౌరవ అధ్యక్షులుగా యాదగిరి దుర్గారాం, పడిగే సత్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

తైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్



నవతెలంగాణ-సిద్దిపట

పట్టణంలోని ఐఎంఎ హాల్‌లో సిద్దిపేట జిల్లా తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన తైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్‌లో 120 మంది విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని జిల్లా తైక్వాండో కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ తెలిపారు. గెలుపొందిన తైక్వాండో విద్యార్థులకు బెల్టులను తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ట్రెజరర్ డి సతీష్ గౌడ్, రూరల్ సీఐ శ్రీనివాసులు, వంగా దేవేందర్ రెడ్డిలు అందజేశారు. బెల్ట్ ఎగ్జామినేర్గా మాస్టర్ ఎస్ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. తైక్వాండో నేర్చుకోవడం వల్ల మానసిక ఒత్తిడి నుంచి విముక్తి లభిస్తుందని, శారీరక దృఢత్వం, ఆలోచన శక్తి పెరుగుతుందని, ఆత్మ రక్షణకు ఆత్మ ధైర్యానికి తోడ్పడుతుందని అన్నారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి సిద్దిపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

స్నేహితుని కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-దౌల్తాబాద్

తమతో కలిసి చదువుకున్న మిత్రుని కుటుంబం ఆపదలో ఉందని తెలుసుకొని, తలకొంత పోగేసుకొని ఆ కుటుంబానికి మేమున్నామని చాటి చెప్పారు. ఆదివారం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో ప్రభాకర్ ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందాడు. వారి కుటుంబానికి సిద్దిపేట ఎస్ఎంహెచ్ హాస్టల్ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్నేహితుని కుటుంబానికి మిత్రులు అండగా నిలిచి, స్నేహితులంతా కలిసి రూ.30 వేల ఆర్థిక సాయం చేయడంతో పాటు మృతుని పిల్లల పై చదువుల కోసం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గజ్వెల్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రయివేటు జాబ్ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఎస్ఎమ్ హెచ్ విద్యార్థులు సదానందం, బాబు, రమేష్, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

తోటి స్నేహితునికి చేయూత



నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ మండల పరిధిలోని పిడిచెడ్ గ్రామానికి చెందిన నర్సింలు జగదేవపూర్ మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 1993-94లో ఎనిమిదో తరగతి చదువుకున్నాడు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై మంచాన పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న 1993-94 పాఠశాలలో తనతో చదువుకున్న పూర్వ విద్యార్థులు సాయంగా రూ.14 వేలు, 50 కిలోల బియ్యంను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దుద్దెడ నర్సింలు గౌడ్, పి.అనిత, .టి హేమలత , వై.హేమలత , రహీమ్ ఖాన్, రామచంద్రం, చేబర్తి యాదగిరి, తదితరులున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలో పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన నమస్తే తెలంగాణ ఎడిటర్ తీగుళ్ల కృష్ణ మూర్తి కుమారుని వివాహనికి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్, రసమయి బాలకిషన్, కొత్త ప్రభాకర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు. అదేవిధంగా హరీశ్ రావు చంద్లపూర్‌లో, పెద్ద కోడూరు ఫంక్షన్ హల్ లో, మెట్రో గార్డెన్‌లో, ఆర్ఎస్ మెట్రో, విఏ ఆర్ గార్డెన్, దేవి గార్డెన్, పత్తి మార్కెట్ యార్డ్ లో, సీసీ గార్డెన్‌లో, లింగారెడ్డి పల్లి ముదిరాజ్ ఫంక్షన్ హల్‌లో జరిగిన వివాహలకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తూ చెలరేగిన మంటలు

-మండల కేంద్రం శివారులో వ్యవసాయక్షేత్రంలో ఘటన

-పాక్షికంగా మామిడి, పామాయిల్, స్పింక్లర్లు దగ్ధం

నవతెలంగాణ-బెజ్జంకి





ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి వ్యవసాయ క్షేత్రంలో సాగు పంటలు దగ్ధమైన సంఘటన ఆదివారం మండల కేంద్రం శివారులో చోటుచేసుకుంది. స్థానికుడు దొంతరవేణి ప్రశాంత్ కౌలుకు తీసుకుని పంటలు సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రంలోకి మంటలు చెలరేగి ఆకస్మాత్తుగా పాకడంతో మామిడి, పామాయిల్, స్పింక్లరు పాక్షికంగా దగ్ధమయ్యాయి. గమనించిన కౌలుదారుడు ప్రశాంత్ స్థానికుడు మిడిదొడ్డి అంజి సహయంతో రెండు ట్రాక్టర్లతో చెలరేగిన మంటలను అదుపుచేశారు. మంటలు చెలరేగి సుమారు రూ.20 వేల స్పింక్లర్లు దగ్ధమైనట్టు కౌలుదారు ప్రశాంత్ తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని భావానం దపూర్ గ్రామానికి చెందిన మీసాల లావణ్య అనారోగ్యం ఇటీవల మృతి చెందింది. ఆదివారం బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వారితో పాటు నర్సింలు, రాజు, దయాకర్, రమేష్ భాను సాయి, శ్రీకాంత్, కొట్టాల మహేష్, తదితరులున్నారు.

మున్సిపాలిటీలో అన్ని వార్డులను గెలుస్తాం..



నవతెలంగాణ-గజ్వేల్

పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల పరిధిలో ఉన్న వార్డులను గెలుపొందుతామని కాంగ్రెస్ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో గజ్వేల్ మున్సిపల్‌లో పలు అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. మున్సిపల్ పరిధిలోని 20 వార్డులను గెలిపించుకుంటామని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చూస్తున్నావఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, యువత భరోసా, రైతు భరోసా కార్యక్రమాలు మున్సిపల్ లో ప్రజల వద్దకు తీసుకుపోతున్నమని అన్నారు.ని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటామని ప్రజలు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకురావచ్చని అన్నారు.

వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

-వార్షికోత్సవానికి రూ.25 వేల విరాళం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలో ఫిబ్రవరి 22న శనివారం జరిగే రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జరిగే మహంకాళి సహిత మాతమ్మ మొదటి వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డికి అందించారు. రెడ్డి సంఘం పెద్దలు కలిసి వంగ రాజేశ్వర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. వార్షికోత్సవానికి రూ.25 వేల విరాళం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిమ్మాయిపల్లి రెడ్డి సంఘ అధ్యక్ష డు చల్లారం రాజశేఖర్ రెడ్డి, సంఘ సభ్యులు దామోదర్ రెడ్డి, ఎల్లారెడ్డి, దశ మం తా రెడ్డి, బుచ్చి మల్లారెడ్డి, పద్మా రెడ్డి, మహిపాల్ రెడ్డి, నాగిరెడ్డి,నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,సురేందర్ రెడ్డి, అంజిరెడ్డి రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ కాదు.. 'డబుల్' ఇండ్ల సముదాయమే!



నవతెలంగాణ-దుబ్బాక

మున్సిపల్ పాలకవర్గం లేకపోవడంతో పారిశుద్ధ్య పనులు పడకెక్కాయి. సుమారు 2 వేల పైచిలుకు పేద, మధ్య తరగతి ప్రజలు నివసిస్తున్న దుబ్బాక పట్టణ కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం. దుబ్బాక నుంచి బల్వంతపూర్ వెళ్లే దారి పక్కన పలు చోట్ల చెత్తకుప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. అక్కడున్న వ్యర్థాలను చూస్తుంటే డంపింగ్ యార్డ్‌ను తలిపిస్తుంది. మున్సిపల్ ఆధ్వర్యంలో చెత్త డబ్బాలు ఏర్పాటు చేయలేదు. నెల రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు రావడం లేదని, రోడ్డు పక్కనే ఇలా చెత్త చేయడంతో విపరీతమైన దుర్వాసన వెదజల్లుతూ దోమలు వ్యాప్తిస్తున్నాయని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసించే వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిండిన మురికి కాల్వలు..

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలోని 29వ బ్లాక్ వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదనే దానికి నిదర్శనంగా మురికి కాలువలు. చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయాయి. ఆ మురుగు నీరంత రోడ్లపై నిలిచిపోయాయి. దుర్గంధాన్ని వెదజల్లుతూ అపరిశుభ్ర వాతావరణాన్ని తలపిస్తుంది. మురుగు నీటిలో నుంచే నడవాల్సి వస్తుందని, మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే పారిశుద్ధ్య పనులను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఊరంత ఊడ్చుతూ..మురుగుకాల్వలు శుభ్రపరుస్తూ..

-వేతనాలందక పంచాయతీ సిబ్బంది పస్తులు

-పట్టించుకోని ప్రభుత్వం..నిర్లక్ష్యంగా అధికారులు

నవతెలంగాణ-బెజ్జంకి

ఊరంత ఊడ్చుతూ, మురుగుకాల్వలు శుభ్రపరుస్తూ గ్రామాల పరిశుభ్రతకు పాటు పడుతున్న పంచాయతీ కార్మికులు కనీస వేతనాలందక పనులు చేస్తూనే.. పస్తులుండాల్సిన గడ్డు దుస్థితిని పంచాయతీ కార్మికులు, సిబ్బంది ఎదుర్కొంటున్నారు. గత మూడు నెలలుగా ప్రభుత్వం కనీస వేతనాలందిం చకపోవడంతో కుటుంబాలను నెట్టుకురావడం ఇబ్బందిగా మారిందని పంచాయతీ పారిశుధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకాధికారులు పంచాయతీల్లో సమయానుకూలంగా పనులు చేయించుకుంటున్నారని, వేతనాలందించడంలో పట్టించుకోవడంలేదని, సంబంధిత ప్రభుత్వాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పంచాయతీ కార్మికులు ఆదివారం అవేదన వ్యక్తం చేశారు. నేలలుగా వేతనాల్లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపి వేతనాలందించాలని పంచాయితీ కార్మికులు, సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు.



పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి




నవతెలంగాణ-గజ్వేల్

పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాగా, ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చారిత్రా త్మకంగా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కాంగ్రెస్ నేత శివారెడ్డి ఆధ్వర్యంలో బెజుగామకు చెందిన పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి పార్టీ కండువా కప్పి వారిని స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా కుల గణన సాహసోపేతమని, చారిత్రాత్మకంగా నిలుస్తుందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ అమలుకు కాంగ్రెస్ కట్టుబడి పనిచేస్తుండగా, అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ ఎజెండాగా ప్రకటించారు. ముఖ్యంగా గజ్వేల్ అభివృద్ధి గాలిలో దీపంగా మారిందని, ఎమ్మెల్యే కేసీఆర్ బయటకు రాడని, దీంతో ఎక్కడి సమస్యలు అక్కడే పెండింగ్ దశలో నిలిచిపోతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర వివరాలను నమోదు చేసుకోవాలి

- నమోదు 28 వరకు మాత్రమే



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కుల గణన సర్వేలో వివిధ కారణాలవల్ల పాల్గొనని వారు నేటి నుంచి ఈ నెల 28 వరకు మీ సమగ్ర వివరాలను నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ తాటి మల్లికార్జున్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపాలిటీ ఆఫీసులో ప్రజా పాలన సేవా కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. దరఖాస్తుదారులు నేరుగా ఇట్టి సేవా కేంద్రానికి వచ్చి వారి వివరాలు నమోదు చేసుకోవలన్నారు. దరఖాస్తుదారులు నేరుగా దరఖాస్తు ఫారంను డౌన్లోడ్ చేసుకొని మున్సిపల్ ఆఫీసులో వివరాలు నమోదు చేసుకోవలాన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటలలోపు వరకు అందుబాటులో ఉంటామన్నారు. లేదా టోల్ ఫ్రీ నెంబర్ 040 -21111111కు నేరుగా కాల్ చేసి సర్వే కోసం అభ్యర్థించవచ్చునని పేర్కొన్నారు.



నవతెలంగాణ-దుబ్బాక

సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ కులగణన సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 28 వరకు చివరి అవకాశం ఉందని మున్సి పల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దుబ్బాకలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'ప్రజాపాలన 'సేవ కేంద్రం' వద్ద దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయని,మున్సిపల్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నవతెలంగాణ-చేర్యాల

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 28 వరకు జరుగుతుందని ఇదే చివరి అవకాశమని చేర్యాల మున్సిపల్ కమిషనర్ ఎస్.నాగేందర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుటుంబ సర్వేలో నమోదు కాని వారు ఆన్లైన్ ద్వారా, టోల్ ఫ్రీ నెంబర్ 040-21111111 ద్వారా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, లేదా మున్సిపల్‌లో ఏర్పాటు చేసిన సేవా కేంద్రం ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.

పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చెయ్యాలి

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నవతెలంగాణ-నంగునూరు

పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. ఆదివారం నంగునూరు మండలం నాగరాజు పల్లి మోడల్ విలేజ్‌లో కాంగ్రెస్ పార్టీ అన్ని కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఇందుకోసం ప్రతి కార్యకర్త సైనికునిలాగా కష్టపడి పని చెయ్యాలని పిలుపునిచ్చారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా ముక్కెర లింగం, ఉపాధ్యక్షులుగా ఇప్పల సాయిలు, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు శ్రీనివాస్, కార్యదర్శిగా ఎర్రవల్లి కనకరెడ్డి, కోశాధికారిగా నారోజు నాగరాజు, ప్రచార కార్యదర్శిగా పాకాల రాజు, సోషల్ మీడియా అధ్యక్షులుగా పాకాల భాస్కర్, యువజన కాంగ్రెస్ కమిటీ గ్రామ అధ్యక్షులుగా చెరువు రాజు, ఉపాధ్యక్షులుగా జక్కిరెడ్డి జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండెల్లి యాదగిరి, ప్రచార కార్యదర్శిగా ఆడెపు నవీన్, కోశాధికారిగా కత్తి భిక్షపతి, మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు గా చేర్యాల అశ్విని, ఉపాధ్యక్షులుగా గుండెల్లి భారతవ్వ, ప్రధాన కార్యదర్శిగా పాకాల లక్ష్మి ప్రచార కార్యదర్శిగా చేర్యాల లచ్చవ్వ, కోశాధికారిగా పాకాల భవాని, ఎస్సి సెల్ కమిటీ అధ్యక్షులుగా పాకాల బాలయ్య, ఉపాధ్యక్షులుగా పాకాల బాబు, ప్రధాన కార్యదర్శిగా చేర్యాల బాల్ సిద్దులు, ప్రచార కార్యదర్శిగా చేర్యాల రమేశ్, కోశాధికారిగా ఎల్లుపల్లి పర్శరాములు లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎనగందుల యాదగిరి,జంగిటి శ్రీనివాస్, చెలికాని యాదగిరి, చేర్యాల బాలయ్య,ముక్కెర లింగం, అనరాజు నాగరాజు,గౌరబోయిన సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు చేసిన వారు ఆధారాలు చూపండి

- బుస్సాపూర్ మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

తనపై అవినీతి ఆరోపణలు చేసిన వారు ఆధారాలు చూపాలని బుస్సాపూర్ మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి కోరారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరో చెప్పారని, ఎక్కడివో ఫోటోలు ఉపయోగించి అవి తన పదవి కాలంలో అవినీతి చేసిన పనులని వార్తలు రాయడం సరికాదు అన్నారు. 2020-21లో తమ గ్రామానికి కల్లాలు నిర్మాణం కోసం పది మదికి మంజూరు అయితే, ఒక్క రైతు మాత్రమే కల్లాలు నిర్మించుకున్నాడని అప్పటి ఎంపీడీవో తనతో మిగతా 9 కల్లాలు నిర్మించుకుంటే మీ గ్రామానికి చెడ్డ పేరు వస్తుందని చెప్పడంతో, మా ఇంట్లో జాబ్ కార్డు, భూమి ఉన్న వారి పేర్లమీద దరఖాస్తులు ఇచ్చి, మంజూరు చేయించుకున్న తర్వాతనే కల్లాల నిర్మాణం చేపట్టామని, దానిపై కూడా తప్పుడు వార్తలు రాయడం సరికాదన్నారు. పాత కిచెన్ షెడ్ పైన డబ్బులు తీసుకున్నట్లు వార్తలు రాశారని, తన పదవి కాలంలోనే కొత్తగా కిచెన్ షెడ్డు నిర్మాణం చేపట్టామని, పాత షెడ్డు అలానే ఉందని అన్నారు. పంచాయతీ కార్యదర్శి ఈ గ్రామ స్వరాజ్ యాప్ లో అప్లోడ్ చేసిన ఫోటోలను తీసుకువచ్చి ట్యూబ్లెట్ లు దుర్వినియోగమైనయని రాయడం ఎంతవరకు న్యాయమన్నారు. కాంగ్రెస్ లో చేరిన తర్వాత సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్, మంత్రుల సహకారంతో ఈ మధ్యనే తన గ్రామానికి రూ.50 లక్షల నిధులు మంజూరు చేయించి, అభివృద్ధి పనులు చేపిస్తున్నందుకు తనపై అవినీతి ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. 24 గంటల్లో ఆధారాలు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, మంద పాండు, రాజయ్య రవి, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లు అభినందనీయం

- రిజిస్ట్రార్ ఎల్వి. కే. రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సిద్దిపేట స్టడీ సెంటర్‌లో చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లు చేయడం అభినందనీయమని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎల్వి. కె.రెడ్డి అన్నారు. ఆదివారం సిద్దిపేటలోని స్టడీ సెంటర్‌ను స్టూడెంట్ సర్వీస్ సెల్ డైరెక్టర్ డా. వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దూర విద్య ద్వారా పేదలకు విద్యను దగ్గర చేసిన ఘనత అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి దక్కుతుందన్నారు. అపార్ నమోదులో దేశంలోని మిగతా యూనివర్సిటీలతో పోలిస్తే అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాత్రమే ముందుందని తెలిపారు. ఈ రోజు డిస్టెన్స్ యూనివర్సిటీ డిజిటల్ యూనివర్సిటీగా మారిందని కొనియాడారు. అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ విద్యార్థులకు చదువుతోపాటు, సామాజిక స్పృహను కలిగించే వివిధ రకాల కార్యక్రమాలను కౌన్సిలర్లు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా యువత డ్రగ్స్ వైపుకు మరలకుండా వారి లోపల సామాజిక చైతన్యాన్ని, పౌర స్పృహను కల్పించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపారు. భవిష్యత్తులో స్టడీ సెంటర్లు నిర్వహించే సెమినార్లకు కావలసిన సహాయ సహకారాలను అందిస్తా మని తెలిపారు. స్టూడెంట్ సర్వీస్ బ్రాంచ్ డైరెక్టర్ డా. వై. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత విద్యా ర్థులకు సేవ చేయడంలో విశ్వవిద్యాలయం క్రియాశీలకంగా పనిచే స్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ డాక్టర్ ఎం శ్రద్ధానందం, కార్యాలయ సిబ్బంది ఎల్లం, రాజు, నరేందర్, కౌన్సిలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సస్పెండ్

- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి కొళ్ళ శివ మాదిగ



నవతెలంగాణ- గజ్వేల్

ఎమ్మార్పీఎస్ సిద్ధాంతానికి వ్యతిరేకంగా పనిచేసిన ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముంద్రా తికృష్ణ మాదిగ, గజ్వేల్ నియోజకవర్గ బాధ్యులు శనిగరి రమేష్ మాదిగలను ఎమ్మార్పీఎస్ నుంచి సస్పెండ్ చేసినట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి కొళ్ళ శివ మాదిగ తెలిపారు. ఆదివారం గజ్వేల్‌లో జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముంద్రాతికృష్ణ మాదిగ, శనిగరి రమేష్ మాదిగలు ఎమ్మార్పీఎస్ కు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఆరోపణలు రావడంతో నిర్ధారణ జరిపి వారిపై క్రమశిక్షణ చర్యల కింద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం వారిని ఎమ్మార్పీఎస్ నుంచి తొలగించడం జరిగిందన్నారు. నేటి నుంచి వారికి ఎమ్మార్పీఎస్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్, మల్లిగారి యాదగిరి, ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి ,ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైసగల్ల బుచ్చంద్ర, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సామ్రాట్ ప్రకాష్ ,ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి చుంచు రమేష్, తదితరులన్నారు.

18 నుంచి జిల్లా స్థాయి పోటీలు

నవతెలంగాణ-సిద్దిపేట

మై భారత్ నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో యువ కేల్ ఉత్సవ్ 2025 వారి ఆధ్వర్యంలో ఈనెల 18, 19న సిద్దిపేట జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ పోటీలు నిర్వహించనున్నట్లు వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి ప్రవీణ్ తెలిపారు. ఆదివారం అయన మాట్లాడుతూ.. వాలీబాల్, ఫుట్బాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలు 13 నుంచి 29 ఏండ్ల వయసు వారికి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రికెట్ స్టేడియంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, గెలుపొందిన క్రీడాకారులకు బహుమ తులు, సర్టిఫికెట్స్ అందజేయబడునని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు వాలీబాల్ ప్రవీణ్ 9989465420, ఫుట్బాల్ అక్బర్ నవాబ్ 9989 4846 57, కబడ్డీ శ్రీకాంత్ 95508 47 409, బ్యాడ్మింటన్ వెంకట్ 9642 7787 27లను సంప్రదించాలని సూచించారు.

ఈ నెల 19న సాయంత్రం సిద్దిపేటలో భారీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-సిద్దిపేట : ఈనెల 19న సాయంత్రం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా సిద్దిపేటలోని రేణుక ఎల్లమ్మ గుడి నుంచి సిద్దిపేట పురవీధుల గుండా శివాజీ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ ఉంటుందని హిందు వాహిని జిల్లా అధ్యక్షుడు బస్వరాజు సత్యం తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. అనంతరం శివాజీ చౌక్ వద్ద భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి హిందువులందరూ భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నిలిచి ఉన్న డీసీఎం వ్యాన్‌ను ఢీ కొట్టిన కారు

- ఒకరు మృతి, నలుగురికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం కొమురవెల్లి కమాన్ రాజీవ్ రహదారిపై రోడ్డు పక్కన నిలిచి ఉన్న డీసీఎం వ్యానును కారు వెనుక నుంచి ఢీ కొట్టుకోవడంతో ఒకరు మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జగ్గిరిగుట్టకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు వ్యక్తులు కారులో సిర్పూర్ కాగజ్ నగర్ కు వెళ్తుండగా కొండపాక మండలం కొమరవెల్లి కమాన్ సమీపంలో రాజీవ్ రహదారిపై నిలిచి ఉన్న వ్యాను ఢీకొట్టుకుని లోపలికి దూసుకెళ్లింది. దాంతో కారులో ప్రయాణం చేస్తున్న చండె భీమయ్య (38)అనే వ్యక్తి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా సురేష్ (36), మమత(32), మమత (30) , లక్ష్మయ్య (60)లకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన సమాచారం తెలుసుకున్న కొండపాక 108 అంబులెన్స్ సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలెట్ శ్రీనివాస్ హుటాహుటిన ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకున్నారు. కారు నడుపుతున్న భీమయ్య మృతి చెందినట్లు గుర్తించారు. తీవ్రగాలైన నలుగురికి ప్రథమ చికిత్స అందించి అంబులెన్స్‌లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లక్ష్మయ్య, మమతల పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు.

గోల్డ్ స్టోన్ స్కూల్ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ







నవతెలంగాణ-ములుగు

గోల్డ్ స్టోన్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధిస్తున్నారు. రాజీవ్ రహదారి ములుగు మండలం వంటిమామిడి సమీపంలోని తునికి బొల్లారం గ్రామ శివారులో 2023 జూన్‌లో గోల్డ్ స్టోన్ హై స్కూల్ స్థాపించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తు న్నారు. విశాలమైన భవన సముదాయం ఆహ్లాదకం మైన వాతావరణంలో అత్యుత్తమ నిపుణులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తున్నారు. మానవీ య విలువలతో పాటు, అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చి దిద్దుతున్నారు.

గోల్డ్ స్టోన్ హై స్కూల్ విజయాలు

గోల్డ్ స్టోన్ హై స్కూల్ విద్యార్థులు ఈ సంవత్సరం 2024 -25 అనేక విజయాలను సాధించి, సమాజంలో వారి ప్రతిభను, ప్రతిష్టను చాటుకున్నారు. ఈ సంవత్సరం స్కూల్, క్రీడ, సాంస్కృతిక, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, కరాటే, ఒలంపియాడ్ (సీఏఎఫ్)లో నేషనల్ వైడ్ 38 గోల్డ్ మెడల్స్ సాధించారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ రంగోత్సవ్‌లో నేషనల్ వైడ్‌గా 72 పతకాలు సాధించగా అందులో నేషనల్ వైడ్‌గా రెండో, నాలుగో బహుమతులు గోల్డ్ స్టోన్ హై స్కూల్ వే, కరాటేలో గోల్డ్ (28), సిల్వర్(22), బ్రాంచ్(18) మెడల్స్‌తో పాటు ఓవరాల్ ఛాంపియన్షిప్స్ సాధించడం ఎంతో సంతోషం.

యాజమాన్యం మాట్లాడుతూ.. ఈ స్కూల్ విజయం, విద్యార్థుల అంకితభావం, ఆత్మవిశ్వాసంతో పాటు బలమైన విద్యా విధానం, నిపుణులైన టీచర్ల వల్ల సాధ్యమైంది. విద్యార్థులను 360 డిగ్రీలో అభివృద్ధి సాధనకై పాఠశాల వ్యక్తిత్వ వికాసానికి సెషన్స్‌కు సైకాలజిస్టులచే చెప్పించడం జరిగింది. ఉన్నతంగా రిజల్ట్ సాధించిన హై స్కూల్ విద్యార్థులకు సన్మానం చేయడం జరిగింది. విలువలతో కూడిన సున్నితమైన విద్యాబోధన మా స్కూల్ ప్రధాన లక్ష్యం, ఈ స్కూల్లో విద్యార్థులంతా విజయం దిశగా ప్రగతి సాధించడానికి కావాల్సిన వనరులు ఉన్నాయి. (ల్యాబ్స్, లైబ్రరీ, ఇండోర్, అవుట్ డోర్ గేమ్స్), (మాథ్స్, కంప్యూటర్, కాంపోజిట్) ల్యాబ్ లు గోల్ స్టోన్ స్కూల్లో సబ్జెక్టులతోపాటు అనేక అంశాలు బోధించడం జరుగుతుంది. సంగీతంలో శిక్షణ, డాన్స్‌లో శిక్షణ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌లో శిక్షణ, యోగ వంటి సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ప్రతి విద్యార్థి, ప్రత్యేక శ్రద్ధ మనవీయ విలువలతో మేము విద్యబోధనకై ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతుంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 17 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

-దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్

నవతెలంగాణ-దౌల్తాబాద్



మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ మండలం ఉప్పర్ పల్లి గ్రామంలో వాహనాల తనిఖీ చేపట్టారు. అలాగే గతంలో వాహనాలపై ఉన్న పెండింగ్ చలానలు వాహనదారుల నుంచి వసూలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా తమ వెంట ఒరిజినల్ పత్రాలు ఉంచుకోవాలని, లైసెన్స్, ఇన్సూరెన్స్ ఇలాంటి పత్రాలు లేకుండా వాహనాలను నడపరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని, కారు వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలియజేశారు. వాహనదారులు ఎవరైనా సరే ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నీటిని విడుదల చేయాలని ధర్నా

-అధికారుల హామీతో విరమణ

నవతెలంగాణ-నంగునూరు



నీటిని విడుదల చేసి చెరువులు నింపాలని, కానీ నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామం నుంచి కింది గ్రామాలకు నీళ్లు వెళుతున్న ఇంతవరకు పిల్ల కాలువలు లేకపోవడం వల్ల చెరువులో నీటిని నింపలేదని ఆవేదనను వ్యక్తపరుచుతూ రైతులు ధర్నా నిర్వహించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నంగునూరు-సిద్దిపేట ప్రధాన రహదారి మగ్దుంపూర్ స్టేజ్ వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారం రోజుల్లో చెరువు నింపుతామని ఇరిగేషన్ అధికారుల హామీతో ధర్నా విరమించారు. ఈ నిరసనలో పోతిరెడ్డి పరశురాములు, బర్మ కనకయ్య, బర్మ రాజు, మంత్రి కొమురయ్య, జాప రామచంద్రం, బట్టి పశుపతి, జాప యాదయ్య, కదారి యాది రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన కేటీఆర్, కవిత

నవతెలంగాణ-సిద్ధిపేట



సిద్ధిపేటలోని పోలీస్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన నమస్తే తెలంగాణ దినపత్రిక ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తి కుమారుడు వివాహానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

నూతన వధువరులను ఆశీర్వదించిన నర్సారెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని దామర కుంట కాంగ్రెస్ గ్రామా ధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్ మేన కోడలు కృప-శ్రీనివాస్ యాదవ్ ల వివాహము ఆదివారం మండల కేంద్రమైన కూకునూరుపల్లిలోని ఓ ప్రయివేట్ పంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహా వేడుకలకు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి హజరై నూతన వధువరులను శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, వర్గల్ మాజీ ఎంపీపీ మోహన్, మ.కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, పాములపర్తి మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి, కాంగ్రెస్ మర్కుక్ మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరి, తదితరులున్నారు.

వేద పాఠశాలలో అన్న ప్రసాద వితరణ

నవతెలంగాణ-సిద్ధిపేట



వాసవి క్లబ్ యూత్ వారి ఆధ్వర్యంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు గోల్డెన్ స్టార్ గంప శ్రీనివాస్ వెంకటలక్ష్మి దంపతుల 50 ఏండ్ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా కిష్టసాగర్ శ్రీ భారతి తీర్థ వేద పాఠశాలలోని విద్యార్థులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించినట్లు జోన్ చైర్మెన్ అర్వపల్లి హరికిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ద్వారా కుల మతాలకతీతంగా సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు శివ, మంకాల సంతోష్ కుమార్, మర్యాల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ కౌన్సిలర్ పరామర్శ

నవతెలంగాణ-దుబ్బాక



అనారోగ్యంతో ఇటీవల మరణించిన దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ మూడో వార్డుకు చెందిన పోతరాజు కిషన్ కుటుంబ సభ్యులను ఆ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి ఆదివారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకునేలా కృషి చేస్తామన్నారు. ఆయన వెంట బూత్ అధ్యక్షులు కంకణాల బాబు, సత్తు మహేందర్ రెడ్డి, శ్రీ రాజ్, బండ్ల నర్సింలు, పోతరాజు నర్సింలు, కే.స్వామి, రాజు, నరేష్, నర్సింలు ఉన్నారు.

ఎన్నికల అంటే రేవంత్ రెడ్డికి భయం

-బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటరమణ

నవతెలంగాణ-గజ్వేల్



స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలంటే బీసీ రిజర్వేషన్ పేరిట కాంగ్రెస్ కాలయాపన చేస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు వెంకటరమణ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలంటే సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నారని విమర్శించారు. 15 నెలల కాంగ్రెస్ పరిపాలనలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఎక్కడ అమలు చేశారని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు ఐల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

23 నుంచి ఖాతా గుట్ట జాతర

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలంలోని ఖాతా గ్రామంలో అంగరంగ వైభవంగా ఈ నెల 23 నుంచి 27 వరకు జరిగే మహాశివరాత్రి పండుగ సందర్భంగా మహాదేవ స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డికి ఆహ్వానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చల్ల దశమంతా రెడ్డి, భగవాన్ రెడ్డి, పరమేశ్వర్, మహాదేవ్, కొలకాని సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న ఆలయానికి వెండి తొడుగులు బహుకరణ

నవతెలంగాణ-కొమురవెల్లి



మల్లన్న ఆలయానికి 14 కిలోల వెండి తొడుగులను ఎపిటోమీ ప్రాజెక్ట్స్ కంపెనీ అధినేత కాంత శ్రీవిద్య జైపాల్ దంపతులు ఆదివారం మల్లన్న ఆలయ అధికారులకు అందజేశారు. ఈ వెండి ఆభరణాలను ఆలయ ప్రాంగణంలో ఉన్న విఘ్నేశ్వర, మునీశ్వర, సంగమేశ్వర స్వాముల విగ్రహాలకు తొడుగులుగా ఉండే విధంగా జైపాల్ దంపతులు తయారు చేయించినట్లు ఆలయ ఈవో రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలోఆలయ ఏఈఓ బుద్ది శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ ఉప ప్రధాన అర్చకులు సాంబయ్య, ముఖ్య అర్చకులు మల్లికార్జున్, మనోహర్, స్థానిక ఎస్సై రాజు, కాంత అశోక్, స్వర్ణలత తదితరులు ఉన్నారు.

దేశ చిత్రపటంలో నిలిచిన కేసీఆర్ అభివృద్ధి

నవతెలంగాణ-గజ్వేల్



దశాబ్ద కాలంగా రాష్ట్ర అభివృద్ధిని అన్ని రంగాల్లో చేసి దేశ చిత్రపటంలో కేసీఆర్ ఉంచినట్లు మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు కూడా రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోలేదని కేసీఆర్ ముఖ్యమంత్రి కావడంతో రాష్ట్రం అభివృద్ధికి నోచుకుందన్నారు. అన్ని సామాజిక వర్గాలకు పెద్దపీట వేసిన ఘనత కేసీఆర్ ఉందని అన్నారు. ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి, మున్సిపల్ పట్టణాల్లో ప్రకృతి వనాలు, పార్కులు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. సోమవారం ఆయన జన్మదిన సందర్భంగా అనేక కార్యక్రమాలను గజ్వేల్‌లో చేపడుతున్నట్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు.

మురికి పక్కనే... మాంస విక్రయాలు







- సమీకృత మార్కెటున్నా..రోడ్లపైనే విక్రయాలు
- లక్షలు వెచ్చించిన.. వృథాగా సమీకృత మార్కెట్
- రోడ్లపై విక్రయాలను అధికారులు నియంత్రించాలని స్థానికుల విజ్ఞప్తి

ప్రభుత్వాలు అన్ని సౌకర్యాలు కల్పించిన వ్యాపారుల దొరణి మారదం లేదనే వదంతులు వినిపిస్తున్నాయి. ప్రజారోగ్యంపై వ్యాపారులకు, అధికారులకు శ్రద్ధ అసలే లేదని, పరిశుభ్రమైన ప్రాంతంలో మాంసాన్ని విక్రయించాల్సిన వ్యాపారులు మురికి కాల్వ పక్కన, రోడ్లపైనే మాంసా విక్రయాలు యథేచ్ఛగా సాగిస్తున్నారు. ఈ తతంగమంత మండల కేంద్రంలో నిత్యం సాగుతున్న పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. చెత్తను రోడ్లపై వేసిన ప్రజలకు అధికారులు జరిమానాలు విధించిన సంఘటనలున్నాయి. అపరిశుభ్రంగా ఉండి దుర్వాసన వెదజల్లే మురికి కాల్వలు. దుమ్ము దూళితో నిండిన రోడ్లపై మాంస విక్రయాలను సాగిస్తున్న వ్యాపారులపై చర్యలు చేపట్టడంలో అధికారులు సంశయిస్తున్నారు. పరిశుభ్రతను పాటించాలని అధికారులు ప్రజలకు చెబుతూనే అపరిశుభ్రత ప్రాంతాల్లో మాంస విక్రయాలను నివారించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు అచేతన స్థితిని వీడి రోడ్లపై మాంస విక్రయాలను నియంత్రించాలని పలువురు స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో నిర్మించిన సమీకృత మార్కెట్ వృథాగా మారింది. రైతులు పండించిన కూరగాయలను దళారుల ప్రమేయం లేకుండా సొంతంగా అమ్ముకునే విధంగా గత ప్రభుత్వం రూ.15 లక్షల అంచనా వ్యయంతో 55 దుకాణాలతో సమీకృత మార్కెట్ నిర్మించి 2022, జనవరి 22న ప్రారంభించారు. సమీకృత మార్కెట్ యందు నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను కల్పించారు. మార్కెట్‌లో మాంసం, కూరగాయల దుకాణాలకు కేటాయించారు. సుమారు ఏడాదిపాటు మార్కెట్ యందు విక్రయాలు కొనసాగాయి. మార్కెట్‌లో సౌకర్యాల లేమితో రైతులు, మాంస విక్రయదారులు సమీకృత మార్కెట్ దుకాణాలను వినియోగించుకోకుండా రోడ్లను ఆశ్రయించి విక్రయించుకుంటున్నారు. దీంతో సమీకృత మార్కెట్ వృథాగా మారి మందుబాబులకు అడ్డాగా మారింది.

కానరాని అధికారుల పర్యవేక్షణ

రోజురోజుకు మాంసం విక్రయాలు పెరిగిపోతున్నాయి. వ్యాపారులు ఎక్కడ పడితే అక్కడనే జంతువులను వదించి మాంసం విక్రయాలు సాగిస్తున్నారు. జంతువులను వదించే క్రమంలో పశువైద్యాధికారి పరిశీలించి ధృవీకరించాల్సి ఉన్నప్పటికి అవేమి పట్టించుకోకుండా విక్రయదారులు ఇష్టారీతిన నాసిరకం, తుకాల్లో మోసం చేస్తూ మాంసం విక్రయిస్తున్నారని.. నిబంధనలు పాటించకుండా సాగిస్తున్న మాంసం విక్రయాలను పర్యవేక్షించాల్సిన అధికారులు కానరావడంలేదని స్థానికులు వాపోతున్నారు.

మళ్లీ తరలించేల చర్యలు

గతంలో రోడ్లపై మాంసం విక్రయాలను నియంత్రించాలనే సదుద్దే శంతో సమీకృత మార్కెట్ యందు దుకాణాలు కేటాయించి తరలించాం. గిరాకి రావడం లేదంటూ దుకాణాలను వదిలేసి మళ్లీ రోడ్లపై పలువురు మాంసం విక్రయాలు సాగిస్తున్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా రోడ్లపై మాంసం విక్రయాలను నియంత్రించేల చర్యలు చేపట్టి యథావిధిగా సమీకృత మార్కెట్‌కు తరలించేల చర్యలు చేపడుతాం.

-ప్రనీత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, బెజ్జంకి.

తపాస్ పల్లి రిజర్వాయర్ నుంచి నీటిని తరలించుకున్న రైతులు

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలంలోని పలు చెరువులకు తపాస్ పల్లి రిజర్వాయర్ డీ4 కెనాల్ నుంచి నీటిని కొండపాక మండల రైతులు ఆదివారం విడుదల చేశారు. మండలంలోని సిరిసినగండ్ల మాజీ సర్పంచ్ గూడెం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రైతులు రెండు రోజుల నుంచి డీ4 కాలువలకు మరమ్మత్తులు చేపించి ఆల్టర్నేట్ గేట్ వాల్ అమర్చారు. గతంలో కొండపాక మండల లోని పలు చెరువులో నింపడం కోసం ఏర్పాటుచేసిన డి4 కెనాల్ వద్ద ఆల్టర్నేట్ గేట్ వాల్ లేకపోవడంతో నీరు రావడం లేదు. లక్ష్మారెడ్డి తన సొంత ఖర్చులతో గేట్ వాల్‌ను ఏర్పాటు చేయించి ఆదివారం పూజలు చేసి డి4 కెనాల్ నుంచి గోదావరి నీటిని విడుదల చేశాడు. ఈ నీరు కాలువల ద్వారా కొండపాక, దమ్మకపల్లి, సిరసనగాండ్ల, మర్పడగ చెరువులకు సాగునీరు అందుతుంది.

ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలికిన మహిళలు

నవతెలంగాణ-కొండపాక



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట కవిత ఆదివారం సిద్దిపేటకు వెళ్తుండగా కుకునూరు పల్లి, కొండపాక క్రాస్ రోడ్ వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు మహిళలు ఆమెకు బతుకమ్మ బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. రాజీవ్ రహదారి నుంచి సిద్దిపేటకు వెళ్తున్న క్రమంలో కుకునూరు పల్లి గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. కొండపాక క్రాస్ రోడ్ వద్ద కొద్దిసేపు ఆపి బోనాలతో వచ్చిన మహిళలతో మాట్లాడారు. బోనం ఎత్తుకొని జై తెలంగాణ నినాదాలు ఇచ్చారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన ఉండి పోరాడుతుందన్నారు. మహిళలకు అభివాదం చేస్తూ వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్, తెలంగాణ జాగృతి నాయకులు అనంతల ప్రశాంత్, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ అమరేందర్, మాజీ వైస్ ఎంపీపీ దేవి రవీందర్, కోల సద్గుణ రవీందర్, మాజీ సర్పంచులు కిరణ్ కుమార్ చారి, బచ్చలి మహిపాల్, మల్లం ఐలయ్య, బీఆర్ఎస్ నాయకులు కోడెల మల్లేశం, నర్రా జయపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా సాగిన కొమురవెల్లి మల్లన్న జాతర

- భారీగా తరలి వచ్చిన భక్తులు
- మల్లన్న నామస్మరణంతో మారుమోగిన మల్లన్న ఆలయం



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న కోటొక్క దండాలు, సత్తేటి వారాలా మల్లన్న నీకు లక్షొక్క దండాలు కోరమీసాల మల్లన్న నీకు కోటొక్క దండాలు అంటూ భక్తులు శ్రీమల్లికార్జున స్వామిని దర్శించుకొని తరించారు. ఆదివారం కొమురవెల్లి మల్లన్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో ఐదో వారనికు భక్తులు భారీగా తరలివచ్చారు. మల్లన్న నామస్మరణంతో ఆలయ ప్రాంగాణాలు మారుమోగాయి. శనివారం అర్ధరాత్రి నుంచి తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ ఆలయ అధికారులు తెలిపారు. ఆలయప్రాంగణంలోని గంగరేణి చెట్టు రాజగోపురం, రాతిగీరలు, కోడెల స్తంబం తోట బావి, ఎల్లమ్మ కమాన్ బస్టాండ్ ప్రాంగణం. సినిమా టాకిస్ ప్రాంగణం, రాంసాగర్ రోడ్డులోని కుర్మసంఘం వరకు, పెద్దమ్మ ఆలయ ప్రాంగణాలు, మల్లన్న చెరువు పార్కింగ్ స్థలం, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న ఖాళీ స్థలం భక్తుల విడిదితో పూర్తిగా నిండిపోయాయి. మల్లన్నకు మొక్కులు అప్పగించడానికి వచ్చిన భక్తులు స్వామి వారికి తలనీలలు సమర్పించి, పుష్కరినిలో స్నానమాచరించి ఒక్కపొద్దులతో మట్టికుండలలో పసుపు బియ్యంతో నైవేద్యం సమర్పించారు. అనంతరం క్యూలైన్లో వెళ్లి మల్లన్నను దర్శించుకున్నారు. దర్శదర్శనానికి 3 గంటల సమయం పట్టింది. భక్తులకు కావల్సిన ఏర్పాట్లను ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేవారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



మండల పరిధిలోని తోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం తోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు వన్నెల నారాయణ, కుంటుమల్ల కృష్ణ, ఉప్పల లచ్చయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి పూర్వ విద్యార్థులు ఆయురారోగ్యాలతో వారి కుటుంబము సుఖ శాంతులతో దినదిన అభివృద్ధి చెందాలని ఆశీర్వదించడం జరిగింది. 25 సంవత్సరాల తర్వాత మీరు కలుసుకోవడమే కాకుండా మమ్మల్ని మీరు గుర్తుంచుకొని కలవడం చాలా ఆనందదాయకం అని మిమ్మల్ని హర్షించదగ్గ విషయమని ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులను అభినందించి కొనియాడారు. పూర్వ విద్యార్థులందరూ కూడా వారు చదువుకున్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఇన్ని రోజుల తర్వాత ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు వారి సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి బృందం మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుంపటి శ్రీనివాస్, కుచ్చుల మల్లేశం, ఎండి సలీం బాబా, మా రెడ్డి బాపురెడ్డి, చల్ల రజిని, చంద్రకళ, మంజుల, ప్రవీణ్ రెడ్డి, శ్రీధర్, శ్రీనివాస్, చంద్ర శేఖర్ రెడ్డి, రవి, మల్లారెడ్డి, రవి, రాజు, బిక్షపతి, తదితరులు పాల్గొని పూర్వం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు తీసుకోన్నారు.

ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీ

- ఒకరు మృతి, 4 గురి పరిస్థితి విషమం







నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీకొని ఒకరు మృతి చెందారు. ఈ సంఘటన గజ్వేల్ మండలం బయ్యారం స్టేజ్ వద్ద ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం నర్సాపూర్ మండలం గొట్టిముక్కుల గ్రామానికి చెందిన వెంకటేష్ తన స్నేహితులతో కలిసి కోల్గూర్ శుభకార్యానికి వెళ్లారు. తిరిగి గజ్వేల్ వైపు వస్తున్న సమయంలో గజ్వేల్ వైపు నుంచి ఇటు సైడ్ వైపు వెళ్తున్న వేరే కారులో వస్తున్న సాయి ఇరువురు ఢీ కొట్టుకున్నారు. ఈ ప్రమాదంలో నాని, సాయిగౌడ్, వెంకటేష్, సాయిలు నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. అక్కడే ఉన్న స్థానికులు గమనించి 108కి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన 108 సిబ్బంది ఈఎం టి. వర్షిత, లక్మన్, రాజు పైలట్స్ నరేష్, ప్రభాకర్‌లు ఘటన స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను 108 వాహనంలో గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కేపీఆర్

నవతెలంగాణ-దౌల్తాబాద్



దొమ్మాట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గన్నమనేని మోహన్ రావు విద్యుత్ ప్రమాదానికి గురి కావడం పట్ల దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఆదివారం దౌల్తాబాద్ మండలం దొమ్మాటలోని ఆయన స్వగృహంలో మోహన్ రావును కలిసి పరామర్శించారు. జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. పెద్ద గండం నుంచి బయట పడ్డావని తెలిపారు. ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రహీముద్దీన్, నాయకులు నర్రా రాజేందర్, సుకురి లింగం తదితరులు పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు చేయూత

నవతెలంగాణ-మర్కుక్



ఎర్రవల్లి గ్రామానికి చెందిన నారన్న గారి రామ్మోహన్ రెడ్డి గ్రామంలోని డప్పు కళాకారులక అడిగిన వెంటనే స్పందించి ఆయన ఆదివారం డప్పులు పంపిణీ చేశారు. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సేవ చేయడంలోనే సంతృప్తి ఉందన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. అతను గ్రామంలో మరిన్ని సేవ కార్యక్రమాలు చేయాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి గారు తాజా మాజీ, ఎంపీటీసీ తుమ్మ ధనలక్ష్మి కృష్ణ ,పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కమ్మరి బాలరాజు ,ఉప సర్పంచ్ కనకయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొండి రమేష్ ,గ్రామ పెద్దలు వెంకటయ్య ,సత్యం, ఆంజనేయులు, నవీన్, కృష్ణ , తదితరులున్నారు.

మత సామరస్యానికి ప్రతీకగా గజ్వేల్ గ్యారా షహీద్ దర్గా

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలోని గ్యారా షహీద్ దర్గా మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో మదీనా మజీద్‌లో జరుగుతున్న ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడారు.కుల మతాలకతీతంగా ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు సమీప జిల్లాల ప్రజలు ఈ దర్గాను దర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నేతృత్వంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరాగా, గంధం, మిఠాయి, కొబ్బరికాయలు దర్గాలో సమర్పించి పాతృహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ మతీన్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీల గురించి మాట్లాడే అర్హత కేసీఆర్‌కు ఉందా..?

- ఎంపీ ఈటెల రాజేందర్



నవతెలంగాణ-గజ్వేల్

గత ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం చేసిన కేసీఆర్, ఆయన కుటుంబం బీసీల కోసం మాట్లాడే అర్హత ఉందా అని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. బీజేపీ ఎమ్మెల్సీల ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల గురించి కేసీఆర్, ఆయన కుటుంబానికి మాట్లాడే హక్కు లేదన్నారు. కేసీఆర్ క్యాబినెట్లో బీసీలకు అన్యాయం జరిగిందని అందులో నన్ను గెంటి వేసినట్టు ఆవేదన చెందారు. బీఆర్ఎస్‌కు బీజేపీకి ఎలాంటి సంబంధాలు లేవని చెప్పారు. గత ప్రభుత్వంలో 317 జీవో తీసుకొచ్చి ఉద్యోగులను నానా ఇబ్బందులు పెట్టిన కేసీఆర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం దానికి కారణం అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చక ముందే సీఎం రేవంత్ రెడ్డికి 9 నెలల పరిపాలనకు అలసిపోయినట్లు చెప్పారు. బీసీ రిజర్వేషన్ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమై కేంద్ర ప్రభుత్వంపై మోపుతుందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల నుండి బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ కొమరయ్య ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు మోహన్ రెడ్డి, జస్వంత్ రెడ్డి, వెంకటరమణ, నంద గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న వంటేరు



నవతెలంగాణ-గజ్వేల్: గజ్వేల్ పట్టణంలో మదీనా మజీద్‌లో జరుగుతున్న ఉర్సు ఉత్సవాల్లో ఎఫ్డీసీ మాజీ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి పాల్గొన్నారు. మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మూడు రోజులుగా జరుగుతున్న ఉర్సు ఉత్సవాలు ఘనంగా ఆదివారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ జకీర్, మాజీ కౌన్సిల్ సభ్యులు అత్తిలి శ్రీనివాస్, గుంటుకు శిరీష రాజు, నాయకులు నవాజ్, విరాసత్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.